అంతటా ఆధ్యాత్మిక శోభ



జెండాలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని అంతటా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ప్రజలంతా భక్తిభావంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజక వర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో ఆలయాలను అందంగా ముస్తాబు చేశారు. ఆ తర్వాత ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమలోని భక్తిభావాన్ని చాటుకున్నారు. పలువురు కాషాయం జెండాలు ఇళ్లపై ఎగురవేశారు.



రామ మందిరం ప్రత్యేక గీతం ఆవిష్కరణ



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

బంజారాహిల్స్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): అయోధ్య రామ మందిరం ప్రా రంభోత్సవం సందర్భంగా ప్రముఖ నటుడు అభినవ్ సర్దార్ కేతావత్ రూపొందించిన అయోధ్య రామ మందిరం ప్రత్యేక పాటను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశమంతా రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. అభినవ్ సర్దార్ మాట్లాడుతూ.. రామ మందిరం హిందువుల కల సాకారమవుతున్న వేళ ప్రధానీ మోదీపై అభిమానం, శ్రీరాముడిపై భక్తితో ఈ ప్రత్యేక పాటను రూపొందించినట్లు ఆయన తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బాలరాముడికి పూజలు

యూసుఫ్‌గూడ: అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం యూసుఫ్‌గూడ వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ దేవాలయంలో రామసేన అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ బీజేపీ ఇన్‌చార్జి లంకెల దీపక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.నవీన్‌యాదవ్ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో బండి రాజేందర్ ముదిరాజ్, కోట్ల శ్రీనివాస్, జి.రవికుమార్, కె.లక్ష్మణ్‌రెడ్డి, జి.ప్రభాకర్, రాజు, వడ్డే శ్రీను, సంపత్, రోహిత్, బీజేపీ సీనియర్ నాయకులు గంగరాజు, ప్రేమ్ కుమార్, జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్ పాల్గొన్నారు.



పూజల్లో లంకెల దీపక్‌రెడ్డి, వి.నవీన్‌యాదవ్



నేమాల బెనర్జీని సన్మానిస్తున్న నక్కా యాదగిరి, తదితరులు

నిర్లక్ష్యమే విద్యుత్ ప్రమాదాలకు కారణం

● తెలంగాణ లైసెన్సింగ్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ

హైదరాబాద్ సిటీ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల్లో అత్యధికం నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్నవేనని తెలంగాణ లైసెన్సింగ్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ అన్నారు. తెలంగాణ బీ గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లో ఆదివారం బాలాపూర్ మండల కమిటీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెనర్జీ మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఆర్ వన్ డబ్ల్యూ ఆర్‌టు రాష్ట్రంలో కొన్ని జిల్లాలకే పరిమితమైందని, తెలంగాణ వ్యాప్తంగా దీన్ని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీ గ్రేడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంతో పాటు సకాలంలో బిల్లులు వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం లైసెన్స్ బోర్డు సభ్యుడిగా ఎన్నికైన బెనర్జీని సన్మానించారు. కార్యక్రమంలో రఘు, సయ్యద్ బాషా, మల్లేష్ యాదవ్, ఉదయ్ భాస్కర్, కొండబాల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్, పి.గోవర్ధన్, కాశినాయుడు, నిరంజన్ పాల్గొన్నారు.

ఆలయం శుద్ధి



దేవాలయాల శుద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఖైరతాబాద్ శ్రీరామ మందిరాన్ని శుభ్రపరుస్తున్న రామ భక్తులు

- ఖైరతాబాద్



చేనేత ఉత్పత్తులను తిలకిస్తున్న సందర్శకులు

ఆకట్టుకుంటున్న చేనేత, పట్టు ఉత్పత్తుల ప్రదర్శన

బంజారాహిల్స్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): శుభకార్యాల సీజన్ అందరూ కొత్త దనం కనిపించే వస్త్రాలను కొనలుగోలు చేసేందుకు మొగ్గు చూపిస్తుంటారు. మోడ్రన్ కన్నా సంప్రదాయంగా కనిపించే డిజైన్‌లపై ఆసక్తి కనబరుస్తుంటారు. ఈ క్రమంలో గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ - సాంప్రదాయ చేనేత పట్టు ఉత్పత్తుల వస్త్రప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో విక్రయిస్తున్నారు. ప్రదర్శన ప్రవేశ ఉచితం అని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శన మరో నాలుగు రోజుల్లో ముగియనున్నట్టు తెలిపారు.




కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

మల్టీపుల్ స్క్లీరోసిస్‌కు నిమ్స్‌లో చికిత్స

సనత్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మల్టీపుల్ స్క్లీరోసిస్‌తో బాధపడుతున్న వారికి నిమ్స్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. ఆదివారం ఆస్పత్రి ఆడిటోరియంలో న్యూరాలజీ విభాగంలో మల్టీపుల్ స్క్లీరోసిస్ అప్‌డేట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మధుమేహులకు కాళ్లు, చేతులు తిమ్మిరిగా ఉండడం సహజమని, మధుమేహం లేకున్నా తిమ్మిర్లు, నీరసం, నిస్సత్తువ ఉంటే మల్టీపుల్ స్క్లీరోసిస్‌కు సంకేతమని తెలిపారు. నరాలపై మైలిన్ పొర దెబ్బతినడంతో సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. రోగులకు వ్యాధి నయం చేసేందుకు న్యూరాలజీ విభాగం వైద్యులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో న్యూరాలజీ విభాగాధిపతి అఫ్సన్ జబీన్, ప్రొఫెసర్ సూర్యప్రభ, అసోసియేట్ ప్రొఫెసర్ శిరీష, వైద్యులు సుల్తానాషేక్, మహేష్, కిమ్స్ వైద్యులు మోహన్, సీతాలక్ష్మి పాల్గొన్నారు.

భూదేవి, శ్రీదేవి సమేత శ్రీనివాస కల్యాణం



కల్యాణంలో అహోబిల రామానుజజీయర్‌స్వామి

బంజారాహిల్స్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ప్రశాంతినగర్‌లో భూదేవి, శ్రీదేవి సమేత శ్రీనివాస కల్యాణం ఆదివారం కనులపండువగా జరిగింది. ఉదయం ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా మండపంలోకి తీసుకొచ్చారు. అహోబిల రామానుజ జీయర్‌స్వామి సమక్షంలో వేద పండితులు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం కాలనీలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎలక్షన్‌రెడ్డి, తేలుకుంట రమేష్‌గుప్తా, కాలనీవాసులు ఎస్.యాదవ్, భోజిరెడ్డి, నగేష్‌సాగర్ పాల్గొన్నారు.

ఆలయాలు ముస్తాబు

బోరబండ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని బోరబండలోని రామాలయాలు, హనుమాన్ మందిరం, శివాలయాలతో పాటు పలు మందిరాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ముస్తాబు చేశారు. సైట్-1లోని సీతారామ మందిర ఆవరణంలో, గల్లీలో తోరణాలు, సీతారాముల విగ్రహాలతో రూపొందించిన ఫెక్సీలు వీధుల్లో ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి పూజా కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నదానం, ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేశారు.

సికింద్రాబాద్ ఎంపీ స్థానం ఇవ్వాలని వినతి



డిప్యూటీ సీఎంకు వినతిపత్రం ఇస్తున్న వేణుగోపాల్ స్వామి

బంజారాహిల్స్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు స్థానాన్ని తనకు కేటాయించాలంటూ కాంగ్రెస్ నేత, సీఏ వేణుగోపాల్ స్వామి ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రంతో పాటు బయోడేటాను అందించారు. తాను కాంగ్రెస్ పార్టీలో గత 15 ఏళ్ళుగా ఉన్నానని, సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని నియోజక వర్గాలపై తనకున్న పట్టును వివరించడంతో పాటు తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలను ఆయన డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్ళారు. తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా గెలిచి చూపిస్తానని తెలిపారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో సీనియర్ నేత ధర్మేందర్ కూడా ఉన్నారు.

ల్యాప్‌టాప్ చోరీ

యూసుఫ్‌గూడ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పని నిమిత్తం టీఎస్ ట్రాన్స్‌కో కార్యాలయానికి వచ్చిన వ్యక్తి ల్యాప్‌టాప్ చోరీ జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగర్‌కాలనీలోని శ్రీనిఖిత ఆశ్రయ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే దిగ్విజయ్‌కుమార్ సివిల్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఈ నెల 18వ తేదీ ఏజీకాలనీలోని టీఎస్ ట్రాన్స్‌కో ఆఫీసుకు పని నిమిత్తం ఏఆర్ నవీన్‌ను కలిసేందుకు వచ్చాడు. ఆ సమయంలో తన ల్యాప్‌టాప్‌ను టేబుల్‌పై పెట్టి టీ తాగేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చే సరికి ల్యాప్‌టాప్ కనిపించలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై దాడి చేసిన మైనర్లపై కేసు

బంజారాహిల్స్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): బాలికలను ఏడిపించడమే కాకుండా యువకుడిపై దాడి చేసి కత్తి చూపి బెదిరించిన మైనర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. షేక్‌పేటకు చెందిన ఇర్ఫాన్ తన స్నేహితులతో కలిసి ఫిలింనగర్‌లో ఓ విందుకు హాజరయ్యాడు. స్నేహితులైన ఇద్దరు బాలికలతో కలిసి మాగంటి కాలనీ సమీపంలో ఛాట్ తినేందుకు వచ్చాడు. అక్కడే కొంత మంది మైనర్లు స్నేహితుడి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వీరిలో ఐదుగురు మైనర్లు బాలికలను ఏడిపించారు. దీంతో ఇర్ఫాన్ అడ్డుకున్నాడు. ఈ క్రమంలో వారి మధ్య గొడవ జరిగింది. ఐదుగురు కలిసి ఇర్ఫాన్ తీవ్రంగా కొట్టారు. కత్తితో బెదిరించారు. బాలికలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మైనర్లను జువైనల్ కోర్టులో హాజరుపర్చనున్నారు.

● ప్రత్యేక పూజలు



ఫిలింనగర్ దైవసన్నిధానంలో కోదండ రామాలయంలో వివిధ నదుల నుంచి తెచ్చిన నీటితో అభిషేకం చేస్తున్న అర్చకులు

- బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



ఎమ్మెల్యే గోపీనాథ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయకమిటీ ప్రతినిధులు

బాలరాముడి ప్రాణప్రతిష్ఠకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

బోరబండ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అయోధ్య బాల రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు ఆలయ కమిటీ ప్రతినిధులు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. బోరబండ ఎస్పార్టీ నగర్ శ్రీరామ నల్లపోచమ్మ ఆలయంలో జరిగే పూజ కార్యక్రమాలను ప్రారంభించి అనంతరం అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయాలని ఎమ్మెల్యేకు కమిటీ ప్రతినిధులు ఎస్.శ్రీధర్‌రెడ్డి, కె.శ్రీధర్‌రెడ్డి, పవనం శివశంకర్ కోరారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఠాగూర్ శివ, శ్రీకాంత్, దయానంద్, బబ్లు, టీచర్ శివ, వీరేశ్ తదితరులు ఉన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న సీతయ్య

'వృద్ధురాలిని గుర్తిస్తే సమాచారమివ్వండి'

చిక్కడపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఆదివారం గుర్తుతెలియని 70 నుంచి 75 సంవత్సరాల వృద్ధురాలు రోడ్డుపై తిరుగుతుండగా పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించి స్టేషన్‌కు తీసుకెళ్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరాలు తెలుసుకున్నారు. ఆమె కొత్తగూడెంకు చెందిన నరసమ్మగా గుర్తించారు. భర్త పేరు వెంకటయ్యగా వృద్ధురాలు చెప్పినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఆమెను గుర్తించిన వారు 8712660160లో సంప్రదించాలన్నారు.

కురుమలకు 4 ఎంపీ సీట్లు ఇవ్వాలి



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న ఎం.సంపత్ కురుమ, తదితరులు

పంజాగుట్ట, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఎన్నికల్లో కురుమ సామాజిక వర్గానికి నాలుగు ఎంపీ సీట్లు ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.సంపత్ కురుమ కోరారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కురుమ సంఘం 2024 క్యాలెండరును సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రాష్ట్రంలో సుమారు 40 లక్షల జనాభా ఉన్న తమ సామాజిక వర్గానికి అన్ని పార్టీలు ప్రాధాన్యం ఇవ్వాలని, తమ ఆరాధ్యకుల దైవం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం చైర్మన్ పదవిని తమకే ఇవ్వాలని ఆయన అన్నారు. గొర్రెల పంపిణీలో దళారి వ్యవస్థను నిర్మూలించి అరు లైన వారికి న్యాయం చేసి ఆదుకోవాలన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన తమ సామాజిక వర్గాన్ని కింది స్థాయి నుంచి అభివృద్ధి చేయాలన్నారు. కురుమల ఆత్మగౌరవమే అజెండాగా పని చేస్తామన్నారు. ఏ సమస్య ఇబ్బందులు వచ్చినా వారికి అండగా ఉంటామన్నారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీనివాస్, కృష్ణ కురుమ, కె.ప్రభాకర్, వంశీ, కె.మారయ్య, సూర్న శ్రీశైలం, రమణయ్య, రాజు, రమాకాంత్, అయిలయ్య, ఒగ్గు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

● ఓటరు నమోదు



ఫిలింనగర్‌లో ఓటర్ నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్న బీఎల్‌ఓలు - బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



సనత్‌నగర్‌లో నిర్వహించిన ఓటర్ నమోదు కేంద్రంలో ఓటు నమోదుతో పాటు, జాబితాలో పేర్లు పరిశీలించుకునే అవకాశముందని డివిజన్ అధ్యక్షుడు ఆర్‌బీ నరేష్, అజ్జు, వేణుగౌడ్, శ్రీకాంత్, మోసిన్ తదితరులు తెలిపారు.

- సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

ఆళ్వార్ల మార్గం భక్తులకు ఆదర్శప్రాయం

డాక్టర్ శింగరాచార్య స్వామి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రమాకాంతాచార్య స్వామి

అల్వాల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆళ్వార్ల ప్రపత్తి మార్గం భక్తులకు ఆదర్శప్రాయం.. అనుసరణీయమని, శ్రీ మహావిష్ణువు భక్తగ్రేసురులైన ఆళ్వార్లు చూపిన మార్గంలో భక్తులు పయనించాలని సుప్రసిద్ధ సంప్రదాయ పండితులు డాక్టర్ ఈఏ.శింగరాచార్య స్వామి పేర్కొన్నారు. ఓల్డ్ అల్వాల్‌లో శ్రీవైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు, ప్రచారానికి జీవితకాలం కృషి చేసిన స్వామినాథ దేశిక, శ్రీరంగ శఠకోప దేశిక, వెంకట నరసింహ దేశికుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న విశిష్ఠ ఉపన్యాస కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆళ్వార్లలో ముఖ్యులైన నమ్మాళ్వార్లు సామవేదసారంగా తిరువాయ్‌మొళికి వ్యాఖ్యాన రూపంగా నంబిళ్లై ఆచార్యులు రచించిన "భగవద్ విషయం" గ్రంథంలోని విశేషాలతో కూడిన గ్రంథాన్ని తెలుగులో శింగరాచార్యులు అనువదించారు. ఈ గ్రంథాన్ని సుప్రసిద్ధ పాంచరాత్రగమ విద్వాంసులు సముద్రాల రమాకాంతాచార్య స్వామి ఆవిష్కరించారు. అనంతరం శ్రీవైష్ణవ సంప్రదాయ ప్రాశస్త్యాన్ని వివరించి భక్తులకు ఆశీస్సులు అందించారు. గ్రంథావిష్కరణ సభలో నిర్వాహకులు సముద్రాల శఠకోపాచార్య, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ చెన్నమనేని హనుమంతరావు, భూ విజన్ పక్ష పత్రిక వ్యవస్థాపకులు దేవులపల్లి వరప్రసాదరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఆచార్య త్రయంలో మూడో వారైన సముద్రాల వెంకటనరసింహ దేశికుల జయంతిని పురస్కరించుకుని సముద్రాల రమాకాంతాచార్య స్వామికి చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక పురస్కారాన్ని చెన్నమనేని హనుమంతరావు, సముద్రాల శఠకోపాచార్యులు అందించారు. కార్యక్రమంలో ఆహార్ రెస్టారెంట్ నిర్వాహకులు సరిదెన రాహుల్, రాకేష్, పాండురంగాచార్య, లక్ష్మణ్ స్వామి, గోపాలకృష్ణ లక్ష్మణాచార్య పాల్గొన్నారు.

● జీవో 317కు వ్యతిరేకంగా నిరసన



317 జీవోను నిరసిస్తూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆదివారం ఖైరతాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిరసన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసన తెలుపుతున్న మెడికల్ ఉద్యోగులు రాపోలు శేఖర్, ఎం.సోమశేఖర్, జేమ్స్, రుదావత్ లక్ష్మన్, నర్సులు చండీప్రియ, అనిత, వివిధ ప్రాంతాలకు చెందిన మెడికల్ ఉద్యోగులు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సెస్ ఆఫీసర్ రాపోలు శేఖర్

రోడ్డుని విస్తరించేదెప్పుడు..?

● ప్రతిపాదనలకే పరిమితం ● ఇరుకైన రోడ్డుతో వాహనదారుల అవస్థలు ● నిత్యం ట్రాఫిక్ సమస్యలు



ఎర్రగడ్డ నటరాజ్ నగర్‌లో ఇరుకుగా వున్న రోడ్డు



రోడ్డు ఇరుకుగా వుండటంతో నిలిచిన పోయిన వాహనాలు

ఎర్రగడ్డ, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): దశాబ్దల కాలం క్రితం రోడ్డు వెడల్పు పనులకు ప్రతిపాదనలు జరిగాయి. కానీ రోడ్డు వెడల్పు పనులను నిర్వహించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఇరుకైన రోడ్డు కారణంగా తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు వెడల్పు పనులు పూర్తి కాకపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లోని నటరాజ్‌నగర్ రోడ్డు పరిస్థితి. ఏజీ కాలనీ నుంచి బోరబండకు వెళ్లే దారిలో ఈ రోడ్డు కేవలం 30 అడుగుల వెడల్పు ఉండటంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దివంగత నేత పి.జనార్ధన్‌రెడ్డి హయాంలోనే ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు. కానీ ఇప్పటి వరకూ వెడల్పు పనులు ప్రారంభం కాలేదని స్థానికులు వాపోతున్నారు. ఎర్రగడ్డ జాతీయ రహదారి నుంచి ఏజీకాలనీ మీదుగా బోరబండకు వెళ్లాల్సిన వాహనాలు సూతం ఈ రహదారి మీదుగానే వెళ్తున్నాయి. దీంతో రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి.

2006లో సైకిల్‌పై వెళ్తున్న ఉమర్ అనే విద్యార్థిని వాటర్ ట్యాంకర్ ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. దీంతో స్థానికులు పెద్దఎత్తున్న ధర్నా నిర్వహించారు. సంఘటన తీవ్రం అవడంతో జలమండలి ఉన్నతాధికారులు, మున్సిపల్ అధికారులు, అప్పటి ఎమ్మెల్యే పి.జనార్ధన్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. రోడ్డు వెడల్పు చేయాలని వారు అధికారులను ఆదేశించారు. కానీ మరుసటి ఏడాది జనార్ధన్‌రెడ్డి మృతి చెందడంతో రోడ్డు వెడల్పు అటకెక్కింది.

తప్పించుకుంటున్న అధికారులు

రోడ్డు వెడల్పు ముందుకు సాగకపోవడానికి రెండు ప్రార్థన మందిరాలే కారణమని అధికారులు పేర్కొంటున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఈ కారణంగా అధికారులు పనులు చేయడం తప్పించుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రార్థన మందిరాలకు ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా రోడ్డు నిర్మించడానికి వెసులుబాటు ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడం లేదని ఆరోపిస్తున్నారు.

చోరీ అవుతున్న కమాన్ ఇనుప రాడ్లు

రోడ్డు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు అధికం అవుతున్నాయని ఈ రోడ్డులో భారీ వాహనాలు వెళ్లకుండా గతంలో ఇనుప రాడ్లతో కమాన్ గార్డ్‌ను ఏర్పాటు చేశారు. కానీ ఆ ఇనుప రాడ్లు చోరీ అవుతున్నాయి. దీంతో ఈ రోడ్డులో భారీ వాహనాలు సైతం వెళ్తుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు నిద్ర మత్తు వీడి రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వెంటనే రోడ్డు నిర్మించాలి



నిత్యం వందలాది వాహనాలు వెళ్తున్న ఈ రోడ్డు వెడల్పు పనులను వెంటనే చేపట్టాలి. రోడ్డు వెడల్పు చేయకపోవడంతో ప్రమాదాలు అధికమవుతున్నాయి. దశాబ్దాల క్రితమే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసినా జాప్యం ఎందుకని ప్రశ్నించారు.

- మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్, సంఘసంస్కర్త, నటరాజ్‌నగర్

ప్రాణాలు పోతున్నయ్



కేవలం 30 అడుగుల వెడల్పులో ఉన్న రోడ్డులో నిత్యం వందలాది వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. వాహనాల రద్దీ, ఇరుకైన రోడ్డు కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాహనదారుల ప్రాణాలు పోతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు వెడల్పు చేపట్టాలి.

- సయ్యద్‌సాదత్ అలీ, నటరాజ్‌నగర్


ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సత్కరిస్తున్న గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

గంగపుత్రుల సంక్షేమానికి కృషి

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

బౌద్ధనగర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న గంగపుత్ర కులస్థుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం సీతాఫల్‌మండిలోని ఆర్‌కే ఫంక్షన్‌హాలులో గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గంగపుత్రులు వెనుకబడి ఉన్నారని, గంగపుత్ర కులస్థుల అభివృద్ధికి తన సహాయసహకారాలందిస్తామని తెలిపారు. అనంతరం గంగపుత్ర వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంఘం నాయకుడు గడప శ్రీహరి, నగర అధ్యక్షుడు చాట్ల సదానంద్‌తో పాటు బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, వారాసిగూడ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు చంద్రగిరి ఎల్లయ్య కార్యదర్శి మూర గణేశ్, కోశాధికారి మనోజ్‌కుమార్, ముఖ్యనాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, శ్యాం, రజనికాంత్, నాగరాజు, పంపర యాదగిరి, గిరిధర్‌రావు పాల్గొన్నారు.


తుకారాంగేట్‌లో కాగడాలు ప్రదర్శిస్తున్న సీపీఐ నేతలు

విప్లవ యోధుడు లెనిన్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

అడ్డగుట్ట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): విప్లవ పోరాట యోధుడు లెనిన్ పోరాట స్ఫూర్తితో ఈ దేశంలో మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్వహించాలని సీపీఐ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్ అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యాలో నిరంకుశ రాజరిక వ్యవస్థ జార్ చక్రవర్తిని పోరాటంతో ఓడించి సోవియట్ రష్యాలో సమ సమాజాన్ని స్థాపించిన ఘనత లెనిన్‌కు దక్కిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, పాకాల యాదగిరి, గౌరినాగరాజ్, రంజిత్‌సింగ్, శ్రీహరి, హుస్సేన్, కాసీం, రామస్వామి, అనిల్, ఖాజా, మైనొద్దిన్ పాల్గొన్నారు.


సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ బుర్రా వెంకటేశంకు విజ్ఞప్తి చేస్తున్న రాష్ట్ర టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ కంప్యూటర్ అసోసియేషన్ సభ్యులు

తమిళనాడు తరహా శిక్షణ కావాలి

● టైపు రైటింగ్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి

తార్నాక, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : టైప్ రైటింగ్ శిక్షణలో తమిళనాడు తరహా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ కంప్యూటర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ బుర్రా వెంకటేశంను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాలిగ మాట్లాడుతూ టైప్ రైటింగ్ శిక్షణ విధానాన్ని తమిళనాడు తరహాలో అమలు చేస్తే నిరుద్యోగ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. ఇదే విషయాన్ని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్‌కు వివరించామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వివేక్, వేమన్ రెడ్డి, పద్మ, రామ చందర్, కిష్టయ్య, విజయ్, శేఖర్, ఈశ్వర్, నరసింహారావు పాల్గొన్నారు.

'వృద్ధురాలిని గుర్తిస్తే సమాచారమివ్వండి'


వృద్ధురాలి వివరాలు తెలుసుకుంటున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చిక్కడపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఆదివారం మధ్యాహ్నం గుర్తుతెలియని 70 నుంచి 75 సంవత్సరాల వృద్ధురాలు రోడ్డుపై తిరుగుతుండగా పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. ఆమెను స్టేషన్‌కు తీసుకెళ్లగా ఇన్‌స్పెక్టర్ సీతయ్య వివరాలు తెలుసుకున్నారు. ఆమె కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నరసమ్మగా గుర్తించారు. భర్త పేరు వెంకటయ్యగా వృద్ధురాలు చెప్పినట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. చిరునామా, బంధువుల వివరాలు చెప్పలేకపోతుందని, ఆమెను గుర్తించిన వారు 8712660160నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

ఆమని, రోజా రమణికి శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ పురస్కారం


నటీమణులు ఆమని, రోజారమణిని సత్కరిస్తున్న అతిథులు


రవీంద్రభారతి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినీ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు శోభన్‌బాబు అని వక్తలు అభివర్ణించారు. ఆదివారం రవీంద్రభారతిలో తెలంగాణ శోభన్‌బాబు సేవా సమితి, సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శోభన్‌బాబు 88వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి నటీమణులు రోజా రమణి, ఆమనికి శోభన్‌బాబు సిల్వర్ క్రౌన్ పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ హౌసింగ్ బోర్డ్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త, సీల్‌వెల్ కార్పొరేషన్ సంస్థ సీఎండీ బండారు సుబ్బారావు, సీనియర్ పాత్రికేయులు మహ్మద్ రఫీ, దైవజ్ఞశర్మ హాజరై పురస్కార గ్రహీతల్ని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన్‌బాబు నట, నిజ జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో శోభన్‌బాబు గీతాలాపన చేశారు. రాజువయ్యా మహారాజువయ్యా పేరిట సంగీత విభావరి నిర్వహించారు.

రాజీవ్‌గాంధీ అండర్ 19 క్రికెట్ విజేత హైదరాబాద్ జట్టు

బర్కత్‌పురా, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎల్‌బీ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 19 క్రికెట్ విజేతగా హైదరాబాద్ జట్టు నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సీఎఫ్ఐ జట్టు 19 ఓవర్లలో 154 పరుగులు చేయగా, హైదరాబాద్ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 160 పరుగులు సాధించి విజయం సాధించింది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు విజేతలకు కప్పు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, సీఎఫ్ఐ అధ్యక్షుడు సాధిక్, క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.


నామాలగుండులోని వీరాంజనేయస్వామి ఆలయం


అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నగరంలోని సికింద్రాబాద్ స్టేషన్‌ను విద్యుత్ కాంతులతో అలంకరించిన అధికారులు. - హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



మెట్టుగూడలో ఒక ఇంటి ముందు వేసిన ముగ్గు

లష్కర్.. భక్తి పారవశ్యం

● నేడు వారాసిగూడ చౌరస్తాలో అన్నదానాలు

● రాజస్థాన్ గౌరవ్ గణేశ్‌మండల్ ఆధ్వర్యంలో శోభాయాత్ర

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. సాంస్కృతిక కార్యక్రమాలు

సికింద్రాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): 'జై శ్రీరామ్.. జై శ్రీరామ్' నినాదాలతో లష్కర్ భక్తిపారవశ్యంలో ఓలలాడుతోంది. కాషాయ పతాకాలతో ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు కళకళలాడుతున్నాయి. సీతాసమేత శ్రీరామచంద్రమూర్తితో పాటు లక్ష్మణుడు, హనుమంతుని ప్రతిమలతో ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలు, బంటింగ్‌లు పండుగ వాతావరణాన్ని తలపింపచేస్తున్నాయి. సోమవారం అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్‌లలోని కాలనీలు, బస్తీలు శోభాయమానంగా ముస్తాబయ్యాయి. ఆలయాలు, పరిసరాల్లో మామిడాకులు, పూలతో తోరణాలు ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. భవ్య రామమందిరంలో బాలరాముడు కొలువు తీరనుండడంతో పలు ఆలయాల్లో ఆదివారం నుంచే పూజలు ప్రారంభమయ్యాయి. ర్యాలీలు నిర్వహించారు. కాగా సోమవారం సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల వ్యాప్తంగా పలు కార్యక్రమాలకు సన్నాహాలు చేశారు. దేవాలయాలను పరిశుభ్రం చేయడం, సీతారాముల కల్యాణం, శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం, అన్నప్రసాద పంపిణీ తదితర కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం అందరి నోటా 'జై శ్రీరామ్' నినాదాలే మారుమోగుతున్నాయి.

బౌద్ధనగర్ : అయోధ్య రామమందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠలో భాగంగా సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో పండుగ కళ నెలకొంది. ఇప్పటికే పలు ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు. సోమవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆలయాల ముందు కాషాయజెండాలు రెపరెపలాడుతున్నాయి. పలువురు రామభక్తులు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నామాలగుండులోని వీరాంజనేయస్వామి ఆలయం వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించటానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. స్థానిక భక్తులు, రాజకీయ పార్టీ నాయకులు రాముని కటౌట్లను ఏర్పాట్లు చేశారు. ఆర్ఎస్ఎస్ నాయకుడు, బీజేపీ సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వీరాంజనేయస్వామి ఆలయంతో పాటు పలు ముఖ్య కూడళ్లలో కాషాయజెండాలను కట్టారు. సోమవారం ఉదయం పదకొండు గంటల నుంచి రెండు గంటల వరకు శ్రీవీరాంజనేయస్వామి కిరాణా స్టోర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు బెలిదే వెంకటేశ్ తెలిపారు. సీతాఫల్‌మండి రామాలయం, శ్రీనివాసనగర్‌లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, చిలకలగూడలోని బాలాంజనేయస్వామి ఆలయం, బౌద్ధనగర్‌లోని రామాలయంతో పాటు తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరగనున్నాయి. అయోధ్యలోని బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని లైవ్‌ను వీక్షించేందుకు పలు ఆలయాల్లో స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు.

బౌద్ధనగర్ నుంచి భారీ శోభాయాత్ర..

రాజస్థాని గౌరవ్ గణేశ్ మండల్ ఆధ్వర్యంలో శ్రీరామ శోభయాత్రను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తారాచంద్ చౌదరి, జితేందర్ సోలంకీ, సందీప్‌లు తెలిపారు. ఉదయం పన్నెండు గంటలకు బౌద్ధనగర్ జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాలు నుంచి మైలార్‌గడ్డ వరకు ఈ శోభాయాత్ర కొనసాగుతుందని తెలిపారు. అనంతరం నామాలగుండు చౌరస్తాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

చిలకలగూడ : రామ విగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకుని మెట్టుగూడలో స్వచ్ఛతీర్థ అభియాన్‌లో భాగంగా ఆలయాల్లో చెత్త, చెదారం తొలగించి పరిశుభ్రం చేశారు. జైశ్రీరామ్ అంటు ఇళ్లముందు అందమైన ముగ్గులు తీర్చిదిద్దారు. ఆల్‌ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిలకలగూడ కార్యాలయంలో వై.ఎన్. శాస్త్రి ట్రస్ట్ ఆధ్వర్యంలో పానకం ప్రసాదం పంపిణీకి అన్ని చర్యలు చేపట్టినట్లు ట్రస్ట్ ప్రతినిధి కె.ఎన్. స్వామి తెలిపారు.

బోయినపల్లి : అయోధ్య రామమందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠకు కౌంట్‌డౌన్ మొదలైంది. మరికొన్ని గంటల్లో భవ్యరామ మందిరంలో బాలరాముడు కొలువుతీరనున్నారు. ఆలయాలతో పాటు బస్తీలు, కాలనీలలో రామనామ సంకీర్తనలు పాడుతూ శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారు జాము నుంచి బోయినపల్లి కంటోన్మెంట్ 1వ వార్డు పరిధిలోని పురాతన రామమందిరంతో పాటు పలు హనుమాన్ ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, రామమందిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాడవాడలా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జై శ్రీరామ్ అంటూ ర్యాలీని ప్రారంభించారు. బోయినపల్లి హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభమైన అయోధ్య రాముడి ర్యాలీ పురాతన రామమందిరం మీదుగా కంసారిబజార్, నేతాజీనగర్, కడక్‌పుర, జయనగర్, నల్లపోచమ్మ ఆలయం చౌరస్తా, పవన్ విహార్ కాలనీ, న్యూసిటీ కాలనీ, వెంకటేశ్వరస్వామి ఆలయం మీదుగా యాత్ర కొనసాగుతూ బోయినపల్లిలోని వాడవాడలా యాత్ర కొనసాగింది. యాత్రలో పాల్గొన్న మహిళలు కలశాలను నెత్తినపెట్టుకుని నృత్యాలు చేస్తూ రామనామ సంకీర్తనలు, భజనలు చేస్తూ యాత్రను కొనసాగించారు. వీరికి మహిళలు తమ ఇళ్ల ముందు హారతులతో స్వాగతం పలికి తమ భక్తిని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో బోయినపల్లిలోని వీధులు జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ నామస్మరణలతో మారుమ్రోగిపోయాయి. చిన్నారులు సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయుడి వేషధారణలతో ర్యాలీలో పాల్గొనడం అందరిని ఆకర్షించారు. దీంతో బోయినపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. కేశవరావు, అజయ్, నర్సింగ్, అర్జున్, శ్రీనివాస్, కృష్ణ, రాయల కుమార్, ముఖేష్, బీజేపీ శంకర్, సునీత, దమయంతి, సంతోష్ పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.


అయోధ్య రామమందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ ర్యాలీని ప్రారంభిస్తున్న జంపనప్రతాప్

సీతాఫల్‌మండి రామాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు



పురాతన సీతాఫల్‌మండిలోని రామాలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయట్రస్టీ ఛైర్మన్ నోముల ప్రకాశరావు తెలిపారు. సీతారామచంద్రస్వామి విగ్రహానికి అభిషేకంతో పాటు ప్రత్యేక అలంకరణ చేస్తున్నామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

- నోముల ప్రకాశరావు, ఆలయట్రస్టీ ఛైర్మన్

ఘనంగా గురు గోవింద్ సింగ్ జయంతి


గురు గోవింద్‌సింగ్ జయంతి వేడుకల్లో ప్రార్థనలు చేస్తున్న సిక్కులు

బోయినపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రపంచానికి శాంతిని మత సామరస్య సందేశాన్ని వ్యాప్తిచేసిన ఖల్సాపంత్ వ్యవస్థాపకుడు, పదవ, చివరి సిక్కుల గురువు గురు గోవింద్ సింగ్ 357వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సికింద్రాబాద్ సిక్కు అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకాష్ పురబ్ పేరిట భక్తి శ్రద్ధలతో జరుగుతున్న వేడుకలు ఆదివారం సికింద్రాబాద్‌లోని బాలంరాయి క్లాసిక్ గార్డెన్స్‌లో ఘనంగా ముగిసాయి. ఇందులో భాగంగా విశాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు ఎస్.బల్దేవ్ సింగ్ బగా, కార్యదర్శి జగ్మోహన్ సింగ్‌లు సామూహిక సమ్మేళనంలో ప్రఖ్యాత రాగి జారాలు (సిక్కు బోధకులు) గుర్బాని కీర్తనలు, పవిత్ర శ్లోకాలు సిక్కు ప్రజలతో పఠించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జలంధర్‌కు చెందిన మెహతాబ్ సింగ్, పాటియాలాకు చెందిన అమర్జీత్ సింగ్‌తో పాటు దేశంలోని ఇతర ప్రముఖ రాగి జారాలు పాల్గొని భక్తి గీతాలను ఆలపించడంతో పాటు గుర్బాని ప్రబోధాలు చేశారు. జాతీయ సమైక్యత, శాంతి సౌభ్రాతృత్వం, మత సామరస్యం కోసం నిలబడిన సిక్కు గురువులు చూపిన బాటలో నడవాలని వారు బోధించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన సిక్కులకు గురు కాలంగర్ కమిటీ అన్నదాన కార్యక్రమంతో పాటు ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు ఎస్.బల్దేవ్‌సింగ్ బగా మాట్లాడుతూ పేదలను గౌరవిస్తూ కష్టపడి పనిచేయాలని, ఇతరులపైన ఆధారపడకుండా జీవిస్తూ మరొకరికి సహాయపడాలని చెప్పిన గురుగోవింద్ సింగ్ ఆశయం దిశగా సిక్కు సమాజం పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రబంధక్ కమిటీ సెక్రటరీ హరిప్రీత్‌సింగ్, రాజేందర్ సింగ్, తిరుపాల్ సింగ్, విశాల్ సింగ్, సిక్కు మహిళలు పాల్గొన్నారు.

బీసీ బిల్లు కోసం దేశవ్యాప్త ఉద్యమం

● ఫిబ్రవరి 5, 6 తేదీల్లో ఛలో ఢిల్లీ

● ఎంపీ ఆర్.కృష్ణయ్య


ఛలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య, నీల వెంకటేష్, సి.రాజేందర్, సుధాకర్ ముదిరాజ్, తదితరులు

బర్కత్‌పుర, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో బహిరంగ సభలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఛలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 5, 6 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి వేలాది మంది బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడించనున్నట్లు తెలిపారు. తెలంగాణతో పాటు ఏపీ, కర్నాటక, ఉత్తరప్రదేశ్, బీహార్, హరియాణా, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, అసోం, ఒడిశా రాష్ట్రాల్లో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో బీసీ ఉద్యోగుల సమావేశం, 28న మహబూబ్‌నగర్‌లో బీసీ టీచర్ల సమావేశం, 29న కడపలో బీసీ ఉద్యోగుల బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు సుందరయ్య, నీల వెంకటేష్, సి.రాజేందర్, పి.సుధాకర్ ముదిరాజ్, టి.రాజ్‌కుమార్, నందగోపాల్, జి.కృష్ణయాదవ్, మోదీరాందేవ్, జి.అనంతయ్య, గుజ్జ కృష్ణ పాల్గొన్నారు.

క్రీడలతో గుర్తింపు తీసుకురావాలి

● అర్జున అవార్డు గ్రహీతలు చేతన్ ఆనంద్, సిక్కిరెడ్డి


ప్రారంభోత్సవంలో అర్జున అవార్డు గ్రహీతలు చేతన్ ఆనంద్, సిక్కిరెడ్డి, కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, అసోసియేషన్ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

చాదర్‌ఘాట్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న 19వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2024 పోటీలను అర్జున్ అవార్డు గ్రహీతలు చేతన్ ఆనంద్, ఎన్.సిక్కిరెడ్డి, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఉపాధ్యక్షురాలు గోవర్ధని, ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సుమిత్‌రెడ్డి, ముసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా చేతన్ ఆనంద్, సిక్కిరెడ్డిలు మాట్లాడుతూ క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తేవాలని సూచించారు. ఐదు రోజుల పాటు జరగనున్న టోర్నమెంట్‌లో 104 జట్లు పోటీ పడుతున్నాయని, ఆదివారం 20కి పైగా జట్లు పోటీపడ్డాయని అసోసియేషన్ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్ కరెడ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్‌జాదవ్, ఉపాధ్యక్షులు గంగుల వెంకటేశ్వర్‌రెడ్డి, డి.వెంకటేశం కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, కోశాధికారి స్వామిగౌడ్ ప్రకటించారు.

ఆళ్వార్ల మార్గం భక్తులకు ఆదర్శప్రాయం : శింగరాచార్యస్వామి

అల్వాల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఆళ్వార్ల ప్రపత్తి మార్గం భక్తులకు ఆదర్శప్రాయం..అనుసరణీయమని, శ్రీ మహావిష్ణువు భక్తగ్రేసులైన ఆళ్వార్లు చూపిన మార్గంలో భక్తులు పయనించాలని సుప్రసిద్ధ సంప్రదాయ పండితులు డాక్టర్ ఈఏ.శింగరాచార్య స్వామి పేర్కొన్నారు. ఓల్డ్ అల్వాల్‌లో శ్రీవైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు, ప్రచారానికి జీవిత కాలం కృషి చేసిన స్వామినాథ దేశిక, శ్రీరంగ శఠకోప దేశిక, వెంకట నరసింహ దేశికుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న విశిష్ఠ ఉపన్యాస కార్యక్రమానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆళ్వార్లలో ముఖ్యులైన నమ్మాళ్వార్లు సామవేదసారంగా తిరువాయ్‌మొళికి వ్యాఖ్యాన రూపంగా నంబిళ్లై ఆచార్యులు రచించిన "భగవద్ విషయం" గ్రంథంలోని విశేషాలతో కూడిన గ్రంథాన్ని తెలుగులో శింగరాచార్యులు అనువదించారు. ఈ గ్రంథాన్ని సుప్రసిద్ధ పాంచరాత్రగమ విద్వాంసులు సముద్రాల రమాకాంతాచార్య స్వామి ఆవిష్కరించారు. అనంతరం శ్రీవైష్ణవ సంప్రదాయ ప్రాశస్త్యాన్ని వివరించి భక్తులకు ఆశీస్సులు అందించారు. గ్రంథావిష్కరణ సభలో నిర్వాహకులు సముద్రాల శఠకోపాచార్య, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ చెన్నమనేని హనుమంతరావు, భూ విజన్ పక్ష పత్రిక వ్యవస్థాపకులు దేవులపల్లి వరప్రసాదరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఆచార్య త్రయంలో మూడోవారైన సముద్రాల వెంకటనరసింహ దేశికుల జయంతిని పురస్కరించుకుని సముద్రాల రమాకాంతాచార్య స్వామికి చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక పురస్కారాన్ని చెన్నమనేని హనుమంతరావు, సముద్రాల శఠకోపాచార్యులు అందించారు. కార్యక్రమంలో ఆహార్ రెస్టారెంట్ నిర్వాహకులు సరిదెన రాహుల్, రాకేష్, పాండురంగాచార్య, లక్ష్మణ్ స్వామి, గోపాలకృష్ణ లక్ష్మణాచార్య పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిమ్స్ డైరెక్టర్ డా. బీరప్ప

మల్టీపుల్ స్క్లీరోసిస్‌కు నిమ్స్‌లో చికిత్స

సనత్‌నగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మల్టీపుల్ స్క్లీరోసిస్‌తో బాధపడుతున్న వారికి నిమ్స్‌లో ప్రత్యే వైద్య సేవలు అందిస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప తెలిపారు. ఆదివారం ఆస్పత్రి ఆడిటోరియంలో న్యూరాలజీ విభాగంలో మల్టీపుల్ స్క్లీరోసిస్ అప్‌డేట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మధుమేహులకు కాళ్లు, చేతులు తిమ్మిరిగా ఉండటం సహజమని, మధుమేహం లేకున్నా తిమ్మిర్లు, నీరసం, నిస్సత్తువ ఉంటే మల్టీపుల్ స్క్లీరోసిస్‌కు సంకేతమని, నరాలపై మైలిన్ పొర దెబ్బతినడంతో సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. రోగులకు వ్యాధి నయం చేసేందుకు న్యూరాలజీ విభాగం వైద్యులు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో న్యూరాలజీ విభాగాధిపతి అఫ్సన్ జబీన్, ప్రొఫెసర్ సూర్యప్రభ, అసోసియేట్ ప్రొఫెసర్ శిరీష, వైద్యులు సుల్తానా షేక్, మహేష్, కిమ్స్ ఆస్పత్రి వైద్యులు మోహన్, సీతాలక్ష్మి, వైద్యులు పాల్గొన్నారు.

ఓటర్ వెరిఫికేషన్‌కు స్పందన


ఓటు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న అభ్యర్థి

అడ్డగుట్ట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఓటర్ వెరిఫికేషన్ కేంద్రం రెండోరోజు ముగిసింది. అడ్డగుట్ట డివిజన్‌లోని వార్డు కార్యాలయం, అడ్డగుట్ట ప్రభుత్వ కార్యాలయం, బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాలులో ఓటర్ వెరిఫికేషన్ కేంద్రాలను జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేశారు. చాలా మంది ఓటు లేదని కొత్తగా ఓటు నమోదు చేయించుకున్నారు. ఓటర్ లిస్టులో అచ్చుతప్పులు ఉన్నాయని, అడ్రస్ మార్పు కోసం అని దరఖాస్తులు వచ్చాయి. కొన్ని కేంద్రాల్లో నేరుగా దరఖాస్తులను హెల్ప్‌లైన్‌లోనే చేశారు.


సనత్‌నగర్‌లో నిర్వహించిన ఓటర్ నమోదు కేంద్రంలో ఓటు నమోదుతో పాటు, ఓటరు జాబితాలో పేర్లు పరిశీలించుకునే అవకాశముందని డివిజన్ అధ్యక్షుడు ఆర్‌బీనరేష్, అజ్జు, వేణుగౌడ్, శ్రీకాంత్, మోసిన్ తదితరులు తెలిపారు. - సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి

రైలు ఢీకొని వ్యక్తి మృతి


రైలు ఢీకొని మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి - ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ మార్గమధ్యలో గుర్తుతెలియని 35ఏళ్ల వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో తలపగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు నీలం రంగు జీన్స్ పాయింట్, లైట్ గ్రీన్ రంగు చెక్ ఫుల్ చొక్కా ధరించాడని ఈ వ్యక్తి ఆచూకి తెలిస్తే వెంటనే 8712658629 నెంబరుకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.